సర్‌ప్లస్ టీచర్ల సర్దుబాటు

- యూడైస్‌లోని విద్యార్థుల సంఖ్యే ఆధారం
- కలెక్టర్లకు అధికారాలు

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్ల అంతర్గత సర్దుబాటుకు పాఠశాల విద్యాశాఖ పచ్చజెండా ఊపింది. మిగులు(సర్‌ప్లస్) టీచర్లను ఇతర బడుల్లో సర్దుబాటు చేసేందుకు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఈ సర్దుబాటు చేస్తారు. జీవో-25లోని రేషనలైజేషన్ గైడ్‌లైన్స్‌ను అనుసరించి వర్క్ అడ్జస్ట్ చేసేందుకు కలెక్టర్లకు అధికారాలు అప్పగించింది. ఇటీవలి కాలంలో కొన్ని స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. మరి కొన్ని స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంది. దీంతో విద్యార్థులున్న చోట టీచర్లు లేకపోగా, టీచర్లున్న చోట విద్యార్థులు లేని పరిస్థితి నెలకొన్నది. 10 మంది విద్యార్థులకు ఒక టీచర్ చొప్పున ఉండాలి. కానీ రాష్ట్రంలో అంత లోపు విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేసేందుకు విద్యాశాఖ అనుమతి ఇచ్చింది. దీంతో ఒక స్కూళ్లో మిగులు టీచర్లు ఉంటే వారిని విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న స్కూళ్లకు పంపిస్తారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల్లో 10లోపు విద్యార్థులకు ఒక టీచర్, 11 నుంచి 60 మందికి ఇద్దరు, 61 నుంచి 90 మందికి ముగ్గురు టీచర్లు ఉంటారు. ఉన్నత పాఠశాలల్లో 220 లోపు విద్యార్థులకు ఏడుగురు, 221 నుంచి 250 మంది వరకు 8 మంది, 400లోపు విద్యార్థులుంటే 14 మంది టీచర్లు ఉంటారు. జూన్ 13లోగా వర్క్ అడ్జస్ట్‌లు పూర్తిచేయాలని విద్యాశాఖ గడువు విధించింది. కలెక్టర్లు జూన్ 30లోపు ప్రక్రియను పూర్తిచేసి నివేదిక పంపించాలి.

ఆదేశాలిలా..

- గిరిజన ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాల్లోని పాఠశాలల్లో సర్దుబాటు చేయరాదు. గిరిజన ప్రాంతాల్లో టీచర్ల కొరత ఏర్పడితే మైదాన ప్రాంతాల్లోని టీచర్లను గిరిజన ప్రాంతాల్లో డిప్యూట్ చేయవచ్చు.
- క్యాడర్‌లో జూనియర్ టీచర్లను(సీనియార్టీ ప్రకారం) మిగులుగా గుర్తించాలి.
- ఎట్టి పరిస్థితుల్లో టీచర్లను పరస్పర ప్రాతిపదిక డిప్యూటేషన్(మ్యూచువల్ డిప్యూటేషన్) చేయరాదు (అంటే ఏ నుంచి బీ.. బీ నుంచి ఏ ప్రాంతానికి)
- ఈ బదిలీలు పూర్తిగా తాత్కాలికం. పూర్తిస్థాయి బదిలీగా పరిగణించరాదు. పాత స్థానాల నుంచే టీచర్లకు జీతాలు చెల్లిస్తారు.

సీట్లు 2.6 లక్షలు.. అడ్మిషన్లు 23 వేలు!

- ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు కుదేల్
- 9 శాతం కూడా నిండని సీట్లు
- పేరుకుపోయిన ఫీజు బకాయిలు
- కాలేజీలను నడపలేకపోతున్నామని యాజమాన్యాల నిర్వేదం
- అమ్మభాషలకు ఆంగ్ల గ్రహణం

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు ఎదురీదుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల భారం మోయలేకపోతున్నాయి. విద్యార్థులు చేరక, అడ్మిషన్లు పెరగక కుదేలవుతున్నాయి. ఫలితంగా ఈ ఏడాది రాష్ట్రంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో 9% మత్రమే అడ్మిషన్లు జరిగాయి. 617 ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో మొత్తం సీట్లు 2.6 లక్షలు ఉంటే, 23,000 మంది విద్యార్థులు మాత్రమే అడ్మిషన్లు పొందారు. దోస్త్ తొలి విడత సీట్ల కేటాయింపులోనే ఈ విషయం తేలింది. ఏకంగా 73 ప్రైవేట్ కాలేజీల్లో ఒక్కరంటే ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. జీరో అడ్మిషన్లతో ఆయా కాలేజీలు వెలవెలబోతున్నాయి. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రైవేట్ డిగ్రీ కాలేజీలను కుంగదీస్తున్నాయి. డిగ్రీ కాలేజీలకే దాదాపు రూ.1,000 కోట్ల మేరకు ప్రభుత్వం బకాయిలు ఉండటం గమనార్హం. ఆర్థిక శాఖలో టోకెన్లు జారీ అయినవే దాదాపు రూ.400 కోట్ల వరకు ఉన్నాయి. బకాయిలు అందక రెండుసార్లు సెమిస్టర్ పరీక్షలను యాజమాన్యాలు బహిష్కరించాయి. దీంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలకు క్రమంగా దూరమవుతున్నారు. కాంగ్రెస్ సర్కారు నిర్వాకంతో అద్దెలు చెల్లించకలేక, సిబ్బంది జీతాలు ఇవ్వలేక, కరెంట్ బిల్లులు కట్టలేక కాలేజీలను నడపలేకపోతున్నామని యాజమాన్యాలు చెప్తున్నాయి. బకాయిలు విడుదల కాక కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వ డం లేదు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడంలేదు.

అటానమస్ కాలేజీల హవా

రాష్ట్రంలో డిగ్రీ విద్యలో అటానమస్ కాలేజీలదే హవాగా సాగుతున్నది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. ప్రభుత్వ, యూనివర్సిటీ అటానమస్ కాలేజీల్లోని సీట్లే నిండుతున్నాయి. ఈసారి యూనివర్సిటీ అటానమస్ కాలేజీల్లోని మొత్తం సీట్లలో 96.28% సీట్లు దోస్త్ మొదటి విడతలోనే నిండాయి. ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కాలేజీల్లో 46.90% సీట్లు నిండగా, ఎయిడెడ్ అటానమస్‌లో 66%, ప్రైవేట్ అటానమస్‌లో 26.42% సీట్లు భర్తీ అయ్యాయి. ఈసారి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మొత్తం సీట్లలో కేవలం 16శాతం సీట్లు మాత్రమే నిండాయి.

అమ్మభాషలకు నిరాదరణ

డిగ్రీ విద్యలో అమ్మభాషలకు ఆంగ్ల గ్రహణం పట్టుకున్నది. డిగ్రీ ఫస్టియర్‌లో చేరిన వారిలో అత్యధికులు ఇంగ్లిష్ మీడియంలోనే అడ్మిషన్లు పొందారు. తెలుగు, హిందీ, ఉర్దూ మీడియాల్లో విద్యార్థులు చేరడమే లేదు. ఈసారి ఏకంగా 96శాతానికి పైగా విద్యార్థులు ఆంగ్ల మీడియంలోనే ప్రవేశాలు పొందారు. మొదటి విడతలో సీట్లు పొందిన 60 వేల మందిలో 58 వేల మంది ఇంగ్లిష్ మీడియంలోనే అడ్మిషన్లు పొందారు. తెలుగు మీడియంలో కేవలం 1,552 మంది మాత్రమే చేరగా, హిందీ మీడియంలో ఒక్కరంటే ఒక్కరు కూడా చేరలేదు. ఉర్దూ మీడియంలో 309 మంది చేరారు.

యాజమాన్యాల వారీగా సీట్ల భర్తీ వివరాలు

యాజమాన్యం	కాలేజీలు	మొత్తం సీట్లు	భర్తీ అయినవి(శాతం)
ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు	117	49,110	8,091 (16.47)
ప్రభుత్వ అటానమస్	35	38,580	18,096 (46.90)
ఎయిడెడ్	24	11,130	3,438 (30.88)
ఎయిడెడ్ అటానమస్	02	1,200	793 (66.00)
ప్రైవేట్ కాలేజీలు	617	2,59,640	23,018 (8.8)
ప్రైవేట్ అటానమస్	03	4,980	1,316 (26.42)
రైల్వే	01	189	170 (89.94)
యూనివర్సిటీ అటానమస్	02	2,967	2,340 (78.86)
యూనివర్సిటీ కాలేజీలు	04	3,300	3,174 (96.18)

కొచ్చి లీగల్ స్టడీస్ వర్సిటీ వీసీగా ఓయూ ప్రొఫెసర్

ప్రొఫెసర్ జీబీరెడ్డికి అరుదైన అవకాశం

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ) : ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల సీనియర్ ఆచార్యుడు ప్రొఫెసర్ జీబీరెడ్డి అరుదైన అవకాశం దక్కించుకున్నారు. కొచ్చి నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (ఎన్‌యూఏఎల్ఎస్) నూతన వైస్‌చాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. వర్సిటీ చాన్స్‌లర్ కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నితిన్ జాంబార్ శుక్రవారం నూతన వీసీగా ఆయన్ను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. జీబీరెడ్డి ఓయూ నుంచి ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పుచ్చుకున్నారు. వాస్తవానికి ఓయూ వీసీ రేసులో జీబీరెడ్డి పేరు వినిపించినా ఆయనకు అవకాశం దక్కలేదు. తాజాగా జాతీయ విశ్వవిద్యాలయం వీసీగా అవకాశం దక్కించుకున్నారు.

వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలి

ఎంబీబీఎస్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఎన్ఎంసీ కీలక ఆదేశాలు

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): ఎంబీబీఎస్ 2024-25 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు పొందిన విద్యార్థులు తమ పేర్లను వెంటనే ఎన్ఎంసీ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జాతీయ వైద్యమండలి సూచించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వెబ్‌సైట్‌లో పేర్లు ఉన్న వాళ్లు మాత్రమే ఎంబీబీఎస్ చదివే అవకాశం ఉంటుందని స్పష్టంచేసింది. కొన్ని కాలేజీలు విద్యార్థుల అడ్మిషన్ల వివరాలను వెబ్‌సైట్‌లో పొందపర్చలేదని, మరికొన్ని కాలేజీలు అసంపూర్తిగా వివరాలను పొందుపర్చినట్టు ఎన్ఎంసీ తెలిపింది. వెబ్‌సైట్‌లో వివరాలు లేని వారు వెంటనే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) లేదా సంబంధితశాఖ అధికారులను సంప్రదించాలని ఉత్తర్వుల్లో కోరింది.

BLOCK BUSTER | నేడే చూడండి

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శ్రీలక్ష్మీ ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘట్ 11.15,2.30,6.15,9.30
SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.30,6.15,9.30
శ్రీ సాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.30,9.30
మల్లిఖార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.35,2.25.5.15,8.05,11.00
సుధ - శాలిబండ 11.30,2.40,5.35,8.00,11.10
ప్రైమ్‌మూవీ - సనత్‌నగర్ 11.30,5.00,10.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,1.10,7.50,11.00
టివన్‌ఆర్ - కొంపల్లి 10.30,1.40,4.50,8.00,9.3,11.10
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,2.30,8.00,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,1.35,4.35,7.30,10.35
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.20,4.30,7.40,10.50
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.35,4.35,7.30,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.20,4.30,7.40,10.50
ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,1.20,4.30,7.40,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.35,4.35,7.30,10.35
PVR గలేరియా - పంజాగుట్ట 10.40,1.50,5.00,7.20,10.30
పత్వ నెక్లిస్ మాల్ - కవాడిగూడ 10.10,1.20,4.30,7.40,10.50
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15,1.15,4.30,7.30,10.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15,2.25,4.40,7.50,11.00
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.10,1.20,4.30,7.40,10.50
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,4.35,7.30,10.35
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.40,1.50,4.55,7.30,10.40
ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.15,4.20,7.30,10.45
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.25,1.35,4.35,7.30,10.35
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 10.35,4.30,7.40,10.50
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.25,1.35,4.35,7.30,10.35
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15,2.15,6.30,9.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.15,2.25,4.40,7.50,11.00
ఎఎంబి - గచ్చిబౌలి 10.30,1.15,4.45,7.35,10.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.15,6.30,9.30
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 11.15,1.30,4.40,7.50,11.00
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.20,4.20,7.30,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.35,4.20,7.45,10.50
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.25,1.35,7.30,10.40
మీరజ్ సినిమాస్ - విడిపిఎల్ 10.20,1.30,7.30,10.40
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.00,6.00,9.15
లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.30,7.30,10.40
టివోలి - సికింద్రాబాద్ 10.20,1.20,4.30,7.40,10.50
CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.50,11.00
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00,1.50,4.40,7.30,10.30
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.35,7.30,10.35
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
జెపి ఎ/సి - చందానగర్ 10.25,1.35,4.35,7.30,10.35

మహాలక్ష్మీ కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30,2.45,6.30,9.45
తాక్యూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐల్ 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 2.00, 9.00PM
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.45,6.00,9.15
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
లక్ష్మి కళామందిర్ - ఆల్వాల్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70ఎంఎం-ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ స్వప్న 70ఎంఎం-కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 ఎంఎం ఎ/సి-లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70ఎంఎం-తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70-నాచారం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70ఎంఎం-మియాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70ఎంఎం-మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
బిఆర్ హైటెక్ 70-మాదాపూర్ 11.30,2.30,6.00,9.15
జగదాంబ 70ఎంఎం-ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
రామకృష్ణ 70ఎంఎం-అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
సంతోష్ 70ఎంఎం-ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం-అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
వెంకటేశ్వర 70ఎంఎం-గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

రెండేండ్లల్లో వెయ్యికిపైగా

స్కూళ్ల మూత

- 1,980 స్కూళ్లల్లో జీరో అడ్మిషన్లు
- ఏటేటా మూతబడుతున్న సర్కారు బడులు

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని సర్కారు బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతున్నది. ప్రైవేట్‌పై మోజుతో సర్కారు స్కూళ్లల్లో చేరేవారు కరువయ్యారు. అటు తల్లిదండ్రులు, ఇటు విద్యార్థుల్లో సర్కారు స్కూళ్లపై నమ్మకం సన్నగిల్లుతున్నది. మరీ ముఖ్యంగా ప్రైమరీ స్కూళ్లు దారుణ పరిస్థితుల్లో ఉన్నాయి. పలు ప్రాంతాల్లో విద్యార్థులు చేరకపోవడంతో స్కూళ్లు మూసివేత దిశలో సాగుతున్నాయి. తాజా వివరాల ప్రకారం రాష్ట్రంలో 1,980 జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లున్నాయి. ఇందులో 1,900 స్కూళ్లు ప్రాథమిక పాఠశాలలే. మరో 40 చొప్పున ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. 2020లో జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్ల సంఖ్య 1,245 ఉండగా, 2022 వరకు ఈ స్కూళ్ల సంఖ్య తగ్గుతూ వచ్చింది. 2023లో జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్ల సంఖ్య 1,307కు పెరగగా, 2025కు వచ్చే సరికి 2వేలకు చేరాయి. అంటే ఈ ఏడాదిన్నర కాలంలోనే వెయ్యి సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య జీరో అయ్యింది.

వివరాలిలా..

- రాష్ట్రంలో 18,259 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలుండగా వీటిలో 6,94,968 మంది విద్యార్థులున్నారు. అంటే ఒక స్కూళ్లో సగటు విద్యార్థుల సంఖ్య 38 మాత్రమే.
- 3,143 ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలుంటే వీటిలో విద్యార్థుల సంఖ్య 1,91,178గా ఉంది. అంటే ఒక స్కూళ్లో సగటున 60 మంది విద్యార్థులున్నారు.
- 4,704 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 7,99,589. ఈ లెక్కన సగటున ఒక స్కూళ్లో 169 మంది విద్యార్థులున్నారు.
- మరోవైపు రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్ల సంఖ్య 11,757 ఉండగా, వీటిలో ఏకంగా 37,26,200 మంది విద్యార్థులన్నారు. ఒక ప్రైవేట్ స్కూళ్లో సగటు విద్యార్థుల సంఖ్య 316గా ఉంది.
- రాష్ట్రంలో మొత్తం 60లక్షలకు పైగా విద్యార్థులుండగా, కేవలం 11వేలకు పైగా ప్రైవేట్ స్కూళ్లల్లో 37లక్షలకు (61శాతం)పైగా విద్యార్థులున్నారు.

సమ్మర్ క్యాంపుల పైసలేవీ..?

*హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): సర్కారు బడుల్లో సమ్మర్ క్యాంపులు పెట్టండి.. 15 రోజులకు రూ.50 వేలు ఇస్తామని విద్యాశాఖ ప్రకటించింది. కానీ ఇంతవరకు రూపాయి విడుదల చేయలేదు. ప్రభుత్వం ఇస్తుందన్న నమ్మకంతో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సొంతంగా ఖర్చుచేశారు. రాష్ట్రంలోని సర్కారు బడుల్లో విద్యాశాఖ తొలిసారిగా సమ్మర్ క్యాం పులు నిర్వహించింది. 18 జిల్లాల్లోని 656 బడుల్లో మే 1 నుంచి 15 వరకు నాన్ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పద్ధతిలో సమ్మర్ క్యాంపులు నిర్వహించింది. వీటి నిర్వహణకు ఒక్కో పాఠశాలకు రూ. 50 వేల చొప్పున అందజేస్తామని విద్యాశాఖ ప్రకటించింది. నలుగురు వలంటీర్లకు మూడు వేల చొప్పున రూ.12వేలు, వంద మందికి స్నాక్స్ కింద తలా రూ.15 చొప్పున రూ.22,500, కుక్‌కమ్ హెల్పర్ పారితోషికం కింద రూ.రెండువేలు, కలర్స్, స్కెచ్‌ల కోసం రూ.10వేలు, ఇతర ఖర్చుల కింద రూ.3,500 చొప్పున ఖర్చుచేసుకోవచ్చని చెప్పింది. ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ క్యాంపుల నిర్వహణకు రూ.3.28 కోట్లు కూడా మంజూరుచేసింది. క్యాంపులు ముగిసి 15 రోజులు దాటినా ఆ పాఠశాలలకు ఇంతవరకు ఈ డబ్బులు విడుదల చేయలేదు.

'సర్‌ప్లస్' సర్దుబాటులో తొందరపాటు!

- బడులే తెరవలేదు.. అప్పుడే టీచర్ల సర్దుబాటా?
- జూన్ 13లోపు పూర్తిచేయాలని ఆదేశాలు
- జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమం
- ఆ తర్వాత ఎన్‌రోల్‌మెంట్ పెరిగితే బాధ్యులెవరు..?
- ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ఉపాధ్యాయ సంఘాలు
- వివాదాస్పదమవుతున్న విద్యాశాఖ నిర్ణయం

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో కొత్త విద్యా సంవత్సరమింకా ప్రారంభమే కాలేదు. బడులు తెరుచుకోలేదు. విద్యార్థుల చేరికలు (ఎన్‌రోల్‌మెంట్) పూర్తికాలేదు. అయినప్పటికీ టీచర్ల సర్దుబాటుకు విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇప్పటివరకు గల విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్‌ప్లస్(మిగులు)టీచర్లను జూన్ 13లోపే పూర్తిచేయాలన్నది. విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయం వివాదాస్పదమవుతున్నది. ఇంత తొందరపాటు దేనికని టీచర్ల సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. బడులు తెరిచిన తర్వాత కొత్తగా విద్యార్థులు చేరితే, ఎన్‌రోల్‌మెంట్ పెరిగితే బాధ్యులెవరని ప్రశ్నిస్తున్నారు.

అభ్యంతరాలివీ..

రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్ల అంతర్గత సర్దుబాటుకు పాఠశాల విద్యాశాఖ పచ్చజెండా ఊపింది. మిగులు(సర్‌ప్లస్) టీచర్లను ఇతర బడుల్లో సర్దుబాటు చేసేందుకు మార్గదర్శకాలిచ్చింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీ జూన్ 13లోగా సర్దుబాటును పూర్తిచేయాలని శుక్రవారం ప్రకటించింది. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచడమే బడిబాట కార్యక్రమ ఉద్దేశం. ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారజాత నిర్వహిస్తున్నది. టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, మరికొన్ని సంఘాలు కూడా స్పందించాయి. ఎస్జీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్‌రెడ్డి ఇంటింటికి తిరిగి విద్యార్థులను చేర్చుకుంటున్నారు. దీంతో ఎన్‌రోల్‌మెంట్ పెరుగుతుందన్న అంచనాలున్నాయి. ఈ తరుణంలో జూన్ 13లోపే సర్దుబాటు చేయాలని ఆదేశాలిచ్చింది. 2024-25 విద్యాసంవత్సరంలోని విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేయనున్నది. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఒకవైపు అడ్మిషన్లు పెంచమంటారు.. మరోవైపు బడుల్లో టీచర్లు లేకుండా చేస్తారు.. ఇదేం విధానమని ప్రశ్నిస్తున్నారు. సర్దుబాటు అయ్యాక ఆయా బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగితే పరిస్థితేంటి..? వారికి పాఠాలెవరూ చెబుతారని నిలదీస్తున్నారు. ఆగస్టు, సెప్టెంబర్‌లో చేయాల్సిన సర్దుబాటును జూన్‌లోనే చేయాల్సిన తొందరేముందని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇలాంటి అసంబద్ధ విధానాలతో విద్యాశాఖను భ్రష్టుపట్టిస్తున్నారని మండిపడుతున్నారు.

ఎన్‌రోల్‌మెంట్ పెంచడంటూ టీచర్లను తొలగిస్తారా? : టీఎస్ యూటీఎఫ్

జూన్ 13లోపు టీచర్ల సర్దుబాటు చేయాలన్న విద్యాశాఖ నిర్ణయాన్ని టీఎస్ యూటీఎఫ్ తప్పుబట్టింది. ఒకవైపు ఎన్‌రోల్‌మెంట్ పెంచడంటూ.. మరోవైపు టీచర్లను తొలగిస్తారా..? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయం సర్కారుబడుల పాలిట గొడ్డలిపెట్టువంటిదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ అభిప్రాయపడ్డారు. ఈ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేదంటే ఉపాధ్యాయ సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

జూన్ 5న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
టివన్‌ఆర్ - కొంపల్లి
ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
పత్వ నెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట
అశోక ఎ/సి - వై.జంక్షన్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
ఎఎంఆర్ - మౌలాలి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR పివిఆర్ - మూసారంబాగ్
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
ఎఎంబి - గచ్చిబౌలి
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
మీరజ్ సినిమాస్ - విడిపిఎల్
టివోలి - సికింద్రాబాద్
PVR PRISM మాల